ఆశ్చర్యపోయాడు మూర్తి. కోపం కూడా వచ్చేసింది. రెండూ కలిసి పోవడం వల్ల నోట మాట రాలేదు. రెండు మూడు సార్లు గొంతు సవరించుకున్నాడు. మాట్లాడదామనుకుని సేల్స్‌మేన్ అక్కడ ఉండగా నోరు విప్పడం బోగోదని ఊరుకున్నాడు. ఇంతకు ముందు తనూ ఇదే షాపుకి వచ్చాడు.

అప్పుడు...

"రండి సార్! రండి. ఏం కావాలి సార్" ఆప్యాయత ఒలక పోస్తూ

# (సూట్) కేస్

వి.ఎస్.కేశవరావ్

రెగ్యులర్ కస్టమర్‌ని ఆహ్వానించినట్టు వినయంగా ఆహ్వానించాడు.

అతని వినయానికి ఇదయి పోయిన మూర్తి షాపులో ప్రవేశించాడు మెల్లగా రేక్స్‌లో అమర్చిన సూట్ కేసులు, బేగ్‌లు పరిశీలిస్తూ నిలబడ్డాడు.

"సూట్‌కేస్ కావాలా సార్?" అడిగాడు.

"ఊఁ"

"ఈ లెదర్ సూట్ కేస్ బాగుంటుంది. ఎంత కాలమైనా పాడవదు. చెక్కుచెదరదు"

"ఎంత?"

"నూట యాభై సార్. రేటు ఎక్కువగా అనిపించినా మంచి క్వాలిటీ సార్. మీకు కాస్త వీలుగా ఇస్తాం. తరుచు మాషాపుకే" వస్తుంటారు కూడా.

తను రావడం ఇదే మొదటి సారి. ఇలా అంటున్నాడేమిటి? అనుకుంటూ"అయ్య బాబోయ్. నేను మొయ్యలేను. తక్కువలో చూపించు" అన్నాడు మూర్తి.

"బరువు ఎక్కువ లేదు సార్. మొయ్యలేక పోవడానికి."

"పెట్టె బరువు లేకపోయినా ధర బరువుగా ఉంది" అని నవ్వాడు మూర్తి.

పోనీ ఇది తీసుకోండి. ఫోమ్ లెదర్‌తో తయారయింది.

తడిచినా చెక్కు చెదరదు. బూజు పట్టదు. తేలిగ్గా ఉంటుంది. తడిగుడ్డతో తుడిచేస్తే పాలిష్ పెట్టినట్టు మెరుస్తుంది.

సూట్‌కేస్ చేతిలోకి తీసుకున్నాడు. కిందా మీదా చూసాడు. చాలా బాగుందన్న నిర్ణయానికి వచ్చి తెరిచాడు. రేట్ స్లిప్ చూసి వంద రూపాయలే! ఏం బాగాలేదు. అనుకుని "వేరే చూపించు" అన్నాడు.

ఒకసారి మూర్తి కేసి చూసాడు. ఇంకో రేక్ లోంచి తీసుకొచ్చాడు. "ఇది ఫైబర్ గ్లాస్‌తో తయారు చేసిందిసార్. బ్లేడ్ పెట్టికోసినా తెగదు. ప్రయాణాల్లో సురక్షితం. మామూలు తాళం కూడా వేసుకోవచ్చు. ఇనపెట్టెలో పెట్టిన వస్తువులా భద్రంగా ఉంటాయి. తొంభై రూపాయలే" అన్నాడు.

"ఇంతకన్నా కొంచెం తక్కువలో లేవా?"

"ఎందుకు లేవుసార్. కార్డు బోర్డ్ తో చేసినవి ఉన్నాయి. బాగానే ఉంటాయి. తరవాత మమల్ని అన కూడదు. చూపించమంటారా"



అంటే గబగబా తెచ్చి ముందు పెట్టాడు.

బేరం వదలకూడదని సేల్స్‌మెన్ , తక్కువలో కొనేయాలని, అది మంచిదై ఉండాని మూర్తి.

"ఇవా...ఇవి వద్దులే"

"ఎంతరేటులో కావాలిసార్?"

"యాభై, అరవై మధ్యన దొరుకుతాయా?"

"ఇక్కడ దొరకవు సార్. ఇవి అమ్మడానికి పెట్టినవి"అని జోక్‌పేల్చి ఓ స్టూల్ ఎక్కాడు. రేక్ పైన ఉన్న నీలిరంగు సూట్‌కేస్ తీసి అక్కడ నుంచే నేల మీదకి గట్టిగా విసిరాడు.

పాడవుతుందనే ఆలోచన కూడా లేదే వీడికి అనుకున్నాడు.

"చూసారా సార్! అంత ఎత్తునుంచి పడేసినా ఏమీ కాలేదు. అంతే కాదు ఇప్పుడు చూడండి" అంటూ దాని మీద నిలబడి సర్కస్ ఫీట్స్ చేసాడు.

దాన్ని చూపెడుతూ "వంకర పోయింది కొంచెం. ఇది ఇలా సరిచేయచ్చు. ఎన్నోసార్లు అయినా ఇలా చేసుకోవచ్చు. తడి గుడ్డతో తుడిచేస్తే కొత్తదిలా మిలమిలా మెరిసి పోతుంది. ఎంత కాలం తరవాతైనా సరే. ఇప్పుడు అందరూ ఇదేవాడుతున్నారు" అని వివరించాడు.

ఇది తీసుకుంటే బాగుంటుందనుకుని "ఎంతయ్యా ఇది. అడిగాడు

"ఏభై అయిదు సార్!"

తన రేటు చెప్పకుండా ఉంటే ఇంకా తక్కువ చెప్పేవాడేమో అన్న అనుమానం మూర్తికి వచ్చింది." అదేమిటి? నేను యాభై, అరవై మధ్యన అంటే ఇలా చెప్పావా?" అన్నాడు.

మూర్తికి తల తీసేసినట్టయింది. నిర్దోషిత్వాన్నీ నిరూపించుకోలేక, సరైన రుజువు లేక, షాపులోంచి బయట పడ్డాడు. అయిదు రూపాయలు ఇచ్చి బాగుచేయించాడు. రెండు సార్లు వాడగానే హేండిల్ మళ్లీ ఊడిపోయింది. దీనిమీద ఇంకో పైస పెట్టుబడి కూడా దండగే అని ఓ మూల పడేసాడు.

"అలా ఎందుకు చెబుతామండీ రేట్ అంత, మీకు కాబట్టి అలా చెప్పాం. కొత్తవాళ్లకి అరవై పైనే చెబుతాం."

నలభై అయిదుకి ఇయ్యమన్నాడు.

సేల్స్‌మెన్ పెదవి విరిచాడు.

రెండు రూపాయలు పెంచాడు మూర్తి

రెండు రూపాయలు తగ్గించాడు సేల్స్ మెన్ తనరేటుని.

అక్కడ నుండి బయట పడుతూ "ఇస్తే నా రేటుకి ఇవ్వు. లేకుంటే లేదు" అంటూ మెట్లు దిగాడు.

"రండి సార్. అలా వెళ్లిపోతే ఎలా?" గట్టిగా పిలిచాడు.

తన రేటుకి దిగివచ్చాడు కాబోలు అని ఆశగా మూర్తి మెట్లు ఎక్కి లోపలకి ప్రవేశించాడు. ముప్పైకే అడిగి ఉంటే బాగుండేమో తొందర పడ్డా అనుకున్నాడు.

మూర్తి లోపలికి రాగానే "ఏభై రెండు ఇవ్వండి మీదే బోణీ బేరం."

మూర్తి ముఖంలో రంగులు మారాయి. సరి చేసుకుని "నలభై ఏడుకి ఒక్క పైసా ఎక్కువ ఇవ్వను" అన్నాడు స్థిరంగా.

రాదు సార్ మాకు ఇందులో ఏమీ మిగలదు.

ఒక్క క్షణం ఆలోచించిన మూర్తి గబగబా మెట్లుదిగి పోయాడు. రోడ్డుమీద కాలు పెట్టే ప్రయత్నంలో ఉన్నాడు.

రాక రాక వచ్చిన బేరం వదులు కోవాలని లేదు అతనికి. షెట్టు చూపెడితే బాగుంటుందేమో అనుకున్నాడు. బెడిసి కొట్టేలావుంది. అందుకే "ఓ సార్ రండి. లోపలికి రండి" అని గట్టిగా అరిచాడు.

మూర్తికి ఆశపుట్టింది. అయినా అక్కడే నిలబడి 'లోపలికి రమ్మంటావు. వచ్చాక నీ రేటు చెబుతావు. ఎందుకొచ్చిన గొడవ. ఇస్తే నా రేటుకి ఇవ్వు" అన్నాడు.

"అంత కోపం ఏంటి సార్ రండి లోపలికి"

మూర్తి ఆశగా, ఆనందంగా షాపులోకి ప్రవేశించాడు.

"ఇద్దరికీ ఇబ్బంది లేకుండా ఒకటి చెపుతాను. మాకు నష్టమే అనుకోండి. అయినా మీ బేరం వదులుకోలేక చెప్పమంటారా?"

"ఊఁ"

"ఏభైరూయాలు ఇప్పించండి. ఇక మాట్లాడకండి" అన్నాడు ఏడుపుముఖం పెడుతూ.

బెట్టు చేయకుండా సరే అన్నాడు. ఇంకో రంగుది కావాలన్నాడు.

"బ్లాక్ ఉందిగాని అది మీకు బాగోదు. ఈ రంగు కూడా ఇది ఒక్కటే ఉంది. హాట్‌కేక్స్‌లా అయిపోయాయి. మంచి డిమాండ్ ఉంది వీటికి. లాస్ట్‌పీస్ అని ఇచ్చేసాను" అన్నాడు ఊరిస్తూ.

డబ్బు చెల్లించి సూట్‌కేస్ తీసుకున్నాడు మూర్తి.

మూడో రోజున ఆ సూట్‌కేస్ తీసుకుని ఆ షాపుకే వెళ్లిన మూర్తి కౌంటర్‌లో ఉన్న వ్యక్తికి సూట్‌కేస్ చూపిస్తూ "మొన్న మీ షాపులో కొన్నాను. హేండిల్ ఊడిపోయింది బరువు కూడా ఎక్కువ పెట్టలేదు. బాగు చేయించడానికి వీలులేకుండా హేండిల్ ఊడినచోట కన్నాలు కూడా పడ్డాయి" అన్నాడు

మర్యాద ఉట్టిపడే "స్వరంతో బాగు చేయించమంటారా?" అడిగాడు కౌంటర్‌లోని వ్యక్తి.

"మీ షాపులోనే కొన్నాను. మూడోరోజుకే ఇలా అయింది. బాగు చేయించమంటారా అంటారేంటి? ఇంకోటి ఇవ్వండి" అని అడిగాడు మూర్తి.

"ఇది చీప్ క్వాలిటీవి సార్. మాషాపులో ఇలాంటివి అమ్మనే అమ్మం. అమ్మితే మీలాటి మంచి బేరాలన్నీ వెనక్కి పోతాయికదా" అన్నాడు మూర్తి.

ఆ సేల్స్‌మేన్ కనిపిస్తే ఋజువు చేద్దామనుకున్నాడు. బిల్ తీసుకోకపోవడం తప్పయిపోయిందనుకున్నాడు.

మూర్తిని చూడగానే సేల్స్‌మెన్ వెనకాల దాక్కున్నాడని మూర్తికి తెలీదు.

మూర్తిని సందిగ్ధంలో పడేసిన కౌంటర్‌లోని వ్యక్తి మూర్తిని ఓరకంట చూస్తూనే అక్కడ చేరిన పెద్దమనిషితో "ఈ రోజుల్లో ఎవరినీ నమ్మకూడదు సార్. ప్రతి విషయంలోనూ మోసమే. ఇక్కడ కొనకపోయినా ఇక్కడే కొన్నామని దబాయిస్తారు" అంటున్నాడు.

మూర్తికి తల తీసేసినట్టయింది. నిర్దోషిత్వాన్నీ నిరూపించుకోలేక, సరైన రుజువు లేక, షాపులోంచి బయట పడ్డాడు. అయిదు రూపాయలు ఇచ్చి బాగుచేయించాడు.

రెండు సార్లు వాడగానే హేండిల్ మళ్లీ ఊడిపోయింది. దీనిమీద ఇంకో పైస పెట్టుబడి కూడా దండగే అని ఓమూల పడేసాడు.

అలాటిది పాతిక రూపాయలకే కొని మోసపోయానని ఆ తరువాత మిత్రుడు మూర్తికి చెబితే పళ్లు పటపట లాడించాడు. ప్రయోజనం లేకపోయింది.

సేల్స్‌మెట్ ఇంకో బేరాన్ని చూడటానికి వెళ్లగానే గతానికి

# యువతకు ఎల్లో ఫీవర్

వసంతంలో చిగురించే చిగురు పసుపురంగు, ఎరుపురంగును తెలుపురంగుతో జత కలిపితే వచ్చే రంగు పసుపు, ప్రేమికుల మదిలో నిలిచిపోయే రాధాకృష్ణుల్లో కృష్ణుడు ధరించే పీతాంబరం రంగు పసుపు, అంతెందుకండి మనం శుభకార్యాలలో తప్పకుండా ఉపయోగించేది పసుపు, వ్రతములు చేసేటప్పుడు మొదట దేవతామూర్తులను పసుపుతో చేస్తారు. పసుపురంగు శుభసూచకం. పసుపు నీటిని శుద్ధికి పవిత్రజలముగా భావిస్తారు. ఇలా పసుపుకు ఎంతో ప్రాధాన్యం ఇస్తాము. ఐతే ఇప్పటిరోజుల్లో యువత ఎక్కువగా ఎల్లోకలర్‌ను ఇష్టపడుతున్నారని సర్వేలో వెల్లడైంది. హెయిర్‌బ్యాండ్స్, ఇయిర్ రింగ్స్, గాగుల్స్, ఆర్నమెంట్స్, కార్ ఆఖరికి పాదరక్షకులకు కూడా ఎల్లో కలర్‌ను ఎంచుకుంటున్నారు. ఫ్రెండిషిప్‌కి ప్రతీకగా ఎల్లోరోజ్ ఇవ్వడం కూడా ఇప్పుడు ఫ్యాషనైపోయింది. మగవారు ఎల్లో గాగుల్స్, ఎల్లోకార్ అంటే మక్కువ చూపుతున్నారు. ఎల్లోకలర్‌కి క్రేజ్ పెరిగిందని వీటి ద్వారా తెలుస్తున్నది. వోల్డ్ ఈజ్ గోల్డ్ అన్నట్లుగా సంప్రదాయ రంగైన పసుపును ఇప్పుడు యువత ఇష్టపడుతున్నారు. మారుతున్న ప్రపంచంలో యువతకు ఎల్లో ఫీవర్ పట్టుకుంది కదా!

-అనిల్‌బాబు




అడ్డుకట్ట వేసి "ఓరేయ్ ఈ సూట్‌కేస్ కొనకు మంచిది కాదు"అని సలహాయిచ్చాడు మిత్రుడికి.

"బాగుంది కదా. చవగ్గా వస్తోంది" ఆశపడ్డాడు.

"చూడటానికి బాగానే ఉంటాయి. చవగ్గాను వస్తాయి. తరువాత ఎందుకూపనికిరావు."

సేల్స్‌మెన్ వచ్చి "ఏం సార్ సెలక్షన్ అయిపోయిందా" అని అడుగుతుంటే "ఇది మంచిది కాదంటున్నాడు మంచిది చూపించు" అన్నాడు మూర్తి స్నేహితుడు.

"మంచిది కాదా? ఎవరన్నారు సార్? నా మాట నమ్మి తీసుకోండి" "అంటూ మూర్తి కేసి గుర్తుగా చూసాడు.



"ఇది మంచిదా? ఇంతకు ముందు నాకు ఇలాగే అంటకట్టావు. మర్చిపోయాననుకున్నావా?" అన్నాడు మూర్తి.

"మరీ బాగుందండోయ్ వచ్చి మా బేరాలు చెడగొట్టడమే కాకుండా మేము మోసం చేస్తున్నాం అంటారా?" గట్టిగా దబాయించాడు.

"గొడవెందుకు గాని మంచిది చూపరాదూ?"

"ఆయనకు నచ్చింది కాదని, మంచిది చూపించమంటారేం?ఇలా కొనేవాళ్లని చెడగొడితే మేం బాగుపడ్డట్టే" ఇంకా గట్టిగా అన్నాడు సేల్స్‌మేన్.

వేరే షాపుకి పోదాం పద అని మూర్తి తన స్నేహితుణ్ణి బయట పడే ప్రయత్నం చేసాడు.

కౌంటర్లో కూర్చున్న వ్యక్తి వాళ్లని ఆపాడు. ఇంకో సేల్స్‌మేన్‌ని పిలిచి. "వాడికి నోట దూల ఎక్కువ. వచ్చిన బేరాలు చెడగొతాడు. నువ్వు వీరికి కావలసిందేదో చూడు" అన్నాడు.

"రండి సార్" అంటూ కొత్త సేల్స్ మెన్ వాళ్లని ఇంకా లోపలికి తీసుకెళ్లాడు. టీ తెప్పించి ఇచ్చాడు. "తరువాత ఇది కావాలా అది కావాలా" అంటూ అడిగింది తప్ప వేరేవి చూపించసాగాడు.

కాలం వృధాగా గడచిపోతుంటే మూర్తికి, స్నేహితుడికీ విసుగొచ్చింది. వెళ్లిపోదామని నిర్ణయించుకున్నారు.

ఇంతలో ఆ సేల్స్‌మేన్ పోలీసులతో వచ్చి, "ఈయనే సార్! మా బేరాలు చెడగొట్టేది" అన్నాడు ఇన్‌స్పెక్టర్‌తో.

"ఏం మిస్టర్ మీ మీద కంప్లయింట్ చేసారు" అన్నాడు ఎస్.ఐ.

"మేమేం చెయ్యలేదండీ. సూట్‌కేస్ కొందామని వచ్చాం. వాళ్లు చూపింది బాగా లేదన్నాడు నా ఫ్రెండ్. వేరే చూపించమన్నాం" అన్నాడు మూర్తి స్నేహితుడు భయపడుతూ.

వెంటనే మూర్తి కలగ చేసుకుని "ఇది వరలో ఇతనే నాకు ఓ సూట్ కేస్ అమ్మి నన్ను మోసం చేసాడు. ఎందుకూ పనికిరాదు అది. అలాటిదే మళ్లీ వీడికి అంట కడుతుంటే మంచిది కాదు అన్నాను. వెళ్లిపోతుంటే శేర్ పిలిచి నచ్చిందే ఎంపిక చేసుకోమన్నారు. అంతే" అన్నాడు.

"లేదు సార్! రష్‌గా ఉన్న సమయంలో మా షాపు బయట నిలబడి ఈయనే ఇక్కడి సరకు మంచిదికాదని, మోసం చేస్తామని చెబుతూ ఉంటారు. మా మీద దుష్ప్రచారం చేస్తూ మావ్యాపారం దెబ్బతీస్తున్నారీయన. వ్యాపారంలో పోటీ ఎక్కువకదండీ! మరి ఈయన ఎవరి తాలుకు మనిషో ఏమో?" అన్నాడు సేల్స్ మెన్ వినయంగా.

ఇన్‌స్పెక్టర్ మిగతా వాళ్ల కేసి చూసాడు. నిజమన్నట్లు తలలూపారు.

మూర్తిని అరెస్ట్ చేస్తున్నామని చెప్పాడు ఇన్‌స్పెక్టర్.

చెప్పి స్టేషన్‌కి పదండి అన్నాడు. అంటూ "మీరు వెంటనే స్టేషన్‌కి వచ్చి ఓ కంప్లయింట్ రాసివ్వండి" అన్నాడు శేర్‌తో.

ఫిర్యాదు చేసినవాడు నేరస్థుడే అయినా ముందు వాళ్ల కథనాన్నే పోలీసులు నమ్ముతారని అనుకుంటూ పోలీసుల వెంట బయటపడ్డాడు మూర్తి. కొత్త ప్రదేశంలో ఏం చేయాలో తోచక, స్టేషన్‌కు వెళ్లి ఇన్‌స్పెక్టర్‌ని బతిమాలో, బామాలో బహుమతులు ఇచ్చి విడిపించాలనుకుంటూ కదిలాడు, మూర్తి స్నేహితుడు.